


# నవభూమి హైదరాబాద్

04 సెప్టెంబర్,2025 గురువారం|పేజీలు:10

www.epaper.navabhoomi.in


# అమ్మకు దూరం.. కన్నీటి పర్యంతం

## ❑ ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3 :** రెండు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. చివరకు తనకు సస్పెన్షన్ దక్కిందంటూ ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. వివరణ కూడా కోరకుండా తనపై సస్పెన్షన్ వేటు వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తాను పార్టీ కోసం, తెలంగాణ కోసం మాత్రమే కష్టపడ్డానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. అమ్మకు కూడా దూరంగా ఉండాల్సి రావడం బాధగా ఉందన్నారు. అయితే తాను ఏ పార్టీలో చేరాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. తనకు ఏ పార్టీతో పని లేదని కుండ బద్దలు కొట్టారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడిన తర్వాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు

**నేను అలా అనలేదు..**

బీఆర్ఎస్ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని తాను అనలేదని ఎమ్మెల్సీ కవిత క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్‌కు నష్టం చేసే పార్టీ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని అన్నట్లు వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన శరీరం బీఆర్ఎస్ అయితే.. తన ఆత్మ జాగృతి అని అభివర్ణించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా తాను పని చేశానన్నారు.

**నేను ఏం చేయలేదా?**

బీఆర్ఎస్‌లో తన భాగస్వామ్యం ఏం లేదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు, సంతోష్‌రావు భాగస్వామ్యం మాత్రమే ఉందా? అని అడిగారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్టుగా ప్రచారం చేశాయని మండిపడ్డారు. కేసీఆర్ దగ్గరకు వెళ్తే గన్‌మెన్లు తనను అడ్డుకున్నట్టు రాయించారన్నారు. లేఖ లీక్ చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను ఆమె ప్రశ్నించారు. పార్టీ తనపై సస్పెన్షన్ వేటు వేయడంతో.. తన పుట్టింటికి వెళ్లే పరిస్థితి లేదని.. తానకు అమ్మ అంటే చాలా ఇష్టమన్నారు. ఆమెను కలవలేక పోతున్నట్లు కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికీ కవిత రాజీనామా..**

బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు వేయడంతో.. తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడారు. తన ఆత్మాభిమానం కాపాడుకునేందుకు తాను ఈ పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఏదో జరిగిపోయినట్లు దుష్టచతుష్టయం ఏదో ప్రచారం చేస్తుందంటూ కవిత మండిపడ్డారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్లుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వద్దకు వెళ్లితే.. తనను గన్‌మెన్లు అడ్డుకున్నట్లు రాయించారన్నారు. ఆరడుగు బుల్లెట్ ఈ రోజు తనను గాయపరిచిందన్నారు. సంతోష్ రావు.. చేసిన పనులతో కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ మూఠాలు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మక్కయ్యాయన్నారు. హరీష్ రావును పక్కన పెట్టుకుని.. నిజాలు మాట్లాడిన తనను బయటకు పంపాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కవిత శాపనార్థాలు**

బీఆర్ఎస్ పార్టీ తనపై సస్పెన్షన్ వేటు వేయడంపై కల్వకుంట్ల కవిత బుధవారం మీడియా ఎదుట స్పందించారు. కలికాలం, కర్మ సిద్ధాంతమంటూ ఆమె ఈ సందర్భంగా వేదాంతంతో కూడిన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో తాను దాదాపు 20 ఏళ్ల పాటు సేవా చేశానని ఈ సందర్భంగా కవిత గుర్తు చేసుకున్నారు. హరీష్ రావు, సంతోష్ రావులే పార్టీ కోసం పని చేశారా? తాను పని చేయాలేదా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతను ఆమె సూటిగా ప్రశ్నించారు. అయితే తనపై పుకార్లు చేసిన వారు.. చేయించిన వారు అంతకుఅంత అనుభవిస్తారంటూ శాపనార్థాలు పెట్టారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు మాత్రం అన్యాయం జరగనివ్వనని ఆమె కుండ బద్దలు కొట్టారు. తనపై ఇన్ని కుట్రలు, ఇన్ని అవమానాలు అవసరమా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా అడిగారు. ఎన్నో జన్మల పుణ్యం ఉంటేనే కేసీఆర్‌కు తాను కుమార్తెగా జన్మించానని చెప్పారు. అలాంటి కేసీఆర్‌ను, ఆయన పార్టీని తాను ఎందుకు ఇబ్బంది పెట్టాలను కుంటానని ఆమె పేర్కొన్నారు. అయితే కేసీఆర్‌పై ఒత్తిడి పెంచి తద్వారా తనను సస్పెండ్ చేయించారంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు

# తొమ్మిదో రోజు నిమజ్జనాలు ఎక్కువే!

## ❑ ఏర్పాట్లు అంతంత మాత్రమే



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3 :** వినాయక నిమజ్జనం దగ్గర పడుతున్నది.. మరో పక్క 9వ రోజునే ఎక్కువ సంఖ్యలో నిమజ్జనాలు చేసేందుకు మండపాల నిర్వాహకులు సన్నాహాలు చేసుకుంటున్నారు. 11వ రోజు నిమజ్జనం ఆలస్యమైతే మరుసటి రోజు పౌర్ణమి చంద్రగ్రహణం కూడా ఉండడంతో కొందరు ముందుగానే నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయాలని ఫ్లాన్ చేసుకుంటున్నారు. మండపాల నిర్వాహకుల సన్నాహాలకు తగ్గట్టుగా ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించే ట్యాంకుల వద్ద ఏర్పాట్లు పూర్తిస్థాయిలో కాలేదని మండపాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. 3,5,7,9వ రోజుల్లో ఎక్కువ సంఖ్యలో నిమజ్జనాలు జరిగితే 11వ రోజు సరైన సమయానికే నిమజ్జనాలు పూర్తవుతాయని కొందరు మండపాల నిర్వాహకులు భావిస్తున్నారు. ఇలా కొందరు గ్రహణం సెంటిమెంట్‌తో ముందుగానే నిమజ్జన కార్యక్రమాలు చేయాలనుకుంటున్నా, మరికొందరు మాత్రం వీకెండ్ శనివారం త్వరగా పూర్తి చేసుకుంటే సరిపోతుందనే భావనలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా ట్యాంకుల వద్దకు వచ్చే విగ్రహాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ సారి గణేశ్ నిమజ్జనానికి ప్రత్యేకత ఉంది. ప్రతి యేడు నిమజ్జనాలు మరుసటి రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కూడా జరిగేవి. కానీ ఈ సారి నిమజ్జనం మరుసటి రోజు ఆదివారం గ్రహణం ఉండడంతో శనివారం నాడే నిమజ్జనాలు పూర్తి చేయాల్సిన ఆవశ్యకత ఉందంటూ మండపాల నిర్వాహకులు చర్చించుకుంటున్నారు. దీంతో తొమ్మిదో రోజు నిమజ్జనం నిర్వహిస్తే ఎలా ఉంటుందనే విషయాలపై మండపాల నిర్వాహకులు చర్చించుకుంటున్నారు. భారీ విగ్రహాలను ఆయా ట్యాంకులకు తరలించే రూట్లలో ఉన్న గుంతలు ఇంకా పూర్తిస్థాయిలో మరమ్మతులు జరగలేదు. మరో పక్క ఇటీవల విద్యుత్ తీగలతో పలు ప్రమాదాలు జరిగాయి. ఆయా రూట్లలో చెట్ల కొమ్మలు, వేలాడుతున్న తీగలను సరిచేయడం వంటి కార్యక్రమాలు కూడా పూర్తిస్థాయిలో జరగాల్సి ఉంది. 11వ రోజును దృష్టిలో పెట్టుకొని యంత్రాంగం పనులు నిర్వహిస్తుండడంతో మండపాల నిర్వాహకులు రెండు రోజుల ముందే ఎక్కువ మంది ప్రణాళికలు చేసుకుంటున్నారు. నిమజ్జనానికి రెండు మూడు రోజుల ముందే అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకొని సిద్ధంగా అధికార యంత్రాంగం ఉండాల్సినా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా యుద్ధప్రతిపాదికన నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని మండపాల నిర్వాహకులు కోరుతున్నారు.

# మేడారం మహా జాతర నిర్వహణపై మంత్రుల సమీక్ష

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3 :** సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు సీతక్క, అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో మేడారం జాతర నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు.. మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్లో చేయాల్సిన మార్పులపై కొండా సురేఖ అధికారులకు పలు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని తెలిపారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరినట్లు గుర్తుచేశారు. అలాగే.. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని భావించారు.

గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలని పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలనుతీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామని మంత్రులు వివరించారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూయించి అప్రూవల్ తీసుకుంటామని మంత్రులు చెప్పారు. ముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు మాస్టర్ ప్లాన్‌పై ముందుకు వెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని చెప్పుకొచ్చారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని, ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.



# శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయి

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





**కాప్రా, సెప్టెంబర్ 3,(నవభూమి న్యూస్):** క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు లభిస్తుందని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం ఉప్పల్ నియోజక వర్గంలోని కాప్రా మాణిక్ సాయి ఎంక్లేవ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకాడమీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్రీడారంగాన్ని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. యువత చదువుతో పాటు క్రీడలల్లో రాణించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి తోడ్పడే ఇలాంటి అకాడమీలు మరిన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ అకాడమీని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైనిక్ పురిలో హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం టైల్స్ షోరూం ప్రారంభం

**కాప్రా, సెప్టెంబర్ 03,(నవభూమి న్యూస్):** సైనిక్ పురిలో ఈశ్వరపురి కాలనీ, హై-టెన్షన్ రోడ్‌లో "హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం టైల్స్ షోరూం"ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం ప్రొప్రైటర్ ఎన్. రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఆధునికరించిన షో రూమ్‌లో ఏజీయల్ ప్రీమియం టైల్స్, బాత్ రూమ్ గృహపకరణాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా లగ్జరీ, హస్తకళతో కూడిన టైల్స్, గృహపకరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, సౌందర్యం ఆవిష్కరణల కలయికకు ఏజీఎల్ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీయల్ టైల్స్ అసోసియేట్ డైరెక్టర్ షానాక్ పటేల్, ఏజీయల్ టైల్స్ ఏవిపి మిస్టర్ పరేష్ రావాని, ఏజీయల్ టైల్స్ డిజిఎం మిస్టర్జాన్ కె మామెన్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి షేక్ అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.







# విధుల్లో చేరిన లెఫ్టినెంట్ జనరల్ హార్పల్ సింగ్

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాహుల్ బొజ్జాలను మర్యాద పూర్వకంగా కలసిన సింగ్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3 :** తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడిగా నియమితులైన లెఫ్టినెంట్ జెనరల్ కల్నల్ హార్పల్ సింగ్ సోమవారం విధుల్లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసేందుకు రూపొందించిన ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ నిమిత్తం సోమవారం రోజు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి అదిత్యా దాస్ నాథ్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్ లతో పాటు ఇ. ఎన్.సి లు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్ బాబు లను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. సివిల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రుడైన లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ టన్నెల్ నిర్మాణ రంగంలో అపార అనుభవం గడించిన దృష్ట్యా ఆయనను ఈ శాఖలో నియమించిన విషయం విదితమే. ముఖ్యంగా మూడు లక్షల ఎకరాలకు సాగు నీటితో పాటు ఫ్లోరోసిస్ బారిన పడిన నల్లగొండ జిల్లా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఉద్దేశించ బడిన ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం తవ్వకంలో జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ అనుభవాన్ని వినియోగించుకునేందుకు వీలుగా ఈ నియామకం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఎస్.ఎల్.బి.సి పనులు పూర్తి చేసి త్వరితగతిన పూర్తి చేయాలని నియమించిన నేపద్యంలో ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకీ తేనుంది.

ఈ క్రమంలోనే సొరంగ మార్గం తవ్వకాలలో అపార అనుభవం గడించిన హార్పల్ సింగ్ సేవలు వినియోగించుకోనుంది

# ఆరోగ్య శాఖ పనితీరుపై ఉన్నత స్థాయి సమీక్ష





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3 :** రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో ఆరోగ్య శాఖ పనితీరు పై ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహిస్తున్నారు సమీక్షలో ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పన పై చర్చ. హాస్పిటల్ లలో ఎక్విప్మెంట్ పనితీరు పై చర్చించారు ప్రభుత్వ ఆసుపత్రి లలో మెరుగైన వైద్య సదుపాయాల కల్పన పై చర్చ ,ప్రభుత్వ హాస్పిటల్ లలో భాగంగా గాంధీ ఆసుపత్రి బ్రాండింగ్ పై చర్చ . ప్రభుత్వ ఆసుపత్రులలో శానిటేషన్ , ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు , ఎక్విప్ మెంట్ వినియోగం పై మంత్రి చర్చించారు . ఎమర్జెన్సీ ఎక్విప్ మెంట్ లను వెంటనే రిపేర్లు చేయాలని మంత్రి ఆదేశించారు . 8 ఏండ్లు దాటిన ఎక్విప్ మెంట్ లను స్క్రాప్ చేయాలని మంత్రి ఆదేశం . ఎన్సిడి క్లినిక్ ల పనితీరు పై చర్చించారు .ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు ఐదు అంతస్తులతో సి ఎస్ ఆర్ నిధులతో సౌకర్యవంతమైన బిల్డింగ్ ను ఏర్పాటు పై సమీక్ష .ఈ సమీక్ష లో హెల్త్ సెక్రటరి డా . క్రిస్టినా చోంగ్తూ , హెల్త్ కమిషనర్ సంగీత సత్యానారాయణ , టీజీఎం ఎస్ఐడిసి ఎండిఫణింద్ర రెడ్డి , ఆరోగ్య శ్రీ సీఈవోఉదయ్ కుమార్ , హెచ్ ఓ డి లు డా . రవీంద్ర కుమార్ , డా . అజయ్ కుమార్ , ఉన్నతాధికారులు డా . వాణి , డా . విమల థామస్ లు పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌ను విమర్శించే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదు

- బీఆర్ఎస్ నేత, న్యాయవాది సిందం శ్రీకాంత్
- కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలపై దృష్టి పెట్టాలని హితవు
- ఎన్డీఏలో భాగస్వామి అయిన టీడీపీని పొగడటం సిగ్గుచేటు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీ.ఆర్.ఎస్. పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని బీ.ఆర్.ఎస్. నేత, న్యాయవాది సిందం శ్రీకాంత్ విమర్శించారు. గతంలో ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన రేవంత్ రెడ్డి, అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఓటుకు నోటు కేసును ప్రస్తావిస్తూ 2015లో జరిగిన ఓటుకు నోటు కేసులో టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసీబీకి పట్టు బడ్డారని శ్రీకాంత్ గుర్తు చేశారు. ఆ సమయంలో టీఆర్ఎస్ (ఇప్పటి బీ.ఆర్.ఎస్.) నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్సన్ ఓటును కొనుగోలు చేసేందుకు ప్రయత్నించి నోట్ల కట్టలతో పట్టుబడ్డారని అన్నారు. అటువంటి వ్యక్తి బీ.ఆర్.ఎస్. నాయకులను అవినీతిపరులు అని విమర్శించడం హాస్యాస్పదమని ఆయన పేర్కొన్నారు.

**కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలపై దృష్టి పెట్టాలని హితవు:**

బీ.ఆర్.ఎస్. పార్టీ అంతర్గత వ్యవహారమైన ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్ గురించి రేవంత్ రెడ్డి తల దూర్చడం మానేసి, తమ కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలపై దృష్టి పెట్టాలని సిందం శ్రీకాంత్ హితవు పలికారు. తమ పార్టీని చక్కదిద్దుకోవడం మంచిదని ఆయన సూచించారు. ఒకవైపు బీ.ఆర్.ఎస్.ను విమర్శిస్తూ మరోవైపు టీడీపీని పొగడటం విడ్డూరంగా ఉందని శ్రీకాంత్ అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్న విషయాన్ని మర్చిపోయి, ఎన్డీఏలో భాగస్వామి అయిన టీడీపీని పొగడటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా కాకుండా టీడీపీ ప్రచార కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారని, దీని వల్ల తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు అయోమయంలో పడ్డాయని శ్రీకాంత్ ఎద్దేవా చేశారు.

## విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ - నవభూమి:** చిల్కానగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం మరియు చిల్కానగర్, ఉప్పల్ డివిజన్లలో ఏర్పాటు చేసిన గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై కరుణ చూపాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని" ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు, ఈఈ హరిలాల్, డిఈ వెన్నెల గౌడ్, ఏఈలు, జిహెచ్ఎంసి సిబ్బంది, కాంట్రాక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బుద్ధం శ్రీనివాస్, యాదవ్, శ్యామ్, బాలు, బంటి, వినాయక మండప నిర్వాహకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రామంతపూర్‌లో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్ -నవభూమి:** రామంతాపూర్ మెయిన్ రోడ్ శ్రీలక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డి మార్ట్ పక్కన కామేశ్వరరావు, వెంకట్రావ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర ప్రత్యేక పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్, రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దవిడ బోయిన గిరిబాబులు పాల్గొన్నారు. పూజల అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. వినాయక నిమజ్జనానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు.

## సాగర్ కాలువలో పడి మహిళ మృతి

**ఏన్కూరు, నవభూమి, సెప్టెంబర్ 3:** ప్రమాదవశాత్తు సాగర్ కాల్వలో పడి మహిళా మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం ఏన్కూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఏనుకూరులోని బీసీ కాలనీకి చెందిన దుగ్గిరాల శిరీష( 24) రోజువారి లాగానే ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో బట్టలు ఉతకడానికి గ్రామ సమీపంలోని సాగర్ కాల్వకి భర్త నాగరాజుతో బైక్‌పై వెళ్ళింది. భార్య ఎంతకీ ఇంటికి రాకపోవడంతో భర్త ఫోన్ చేశాడు. ఫోన్ఎత్తకపోవడంతో అనుమానంతో భర్త ఎన్ఎస్పి కాలువ దగ్గరికి వెళ్లి చూడగా, బట్టలు, సెల్ఫోన్ కనిపించాయి. భర్త నాగరాజు వెంటనే గ్రామస్తుల సహాయంతో కాలువలో జారిపడ్డదేమోనని అనుమానంతో వెతుకుతుండగా, మధ్యాహ్నం 2గంటల సమయంలో రెగ్యులేటర్ సమీపంలో శవమై తేలింది.

### కృత్రిమ మేధతో జర్నలిస్టుల నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా

# తెలంగాణ మీడియా అకాడమీ పనిచేస్తున్నది

■ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3** ఏజెంటిక్ ఏఐ యుగంలో ఉన్నాం, ఏఐ పరిజ్ఞానం తప్పనిసరి కానీ, ఏఐ వల్ల అనేక ప్రమాదాలు కూడా ఉన్నాయి : ఉడుముల సుధాకర్ రెడ్డి బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో కృత్రిమ మేధలో టూల్స్ టెక్నిక్స్, వర్క్ షాపు ను తెలంగాణ మీడియా అకాడమీ, అదిరా డాటా లీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్ కు చెందిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలకు సంబంధించిన దాదాపు 100 మందికి పైగా జర్నలిస్టులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో కూడా ఏఐని విరివిగా వాడుతున్నారని అన్నారు. అందులో భాగంగా న్యూస్ రూములు పరివర్తన చెందినందున జర్నలిస్టులు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఏఐని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకొని రిపోర్టింగ్‌లో సులభతరమైన పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చు అని ఆయన తెలిపారు. ఏ1సాంకేతికత పై లోతైన నైపుణ్యం ఉన్న, ఇంటర్నేషనల్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి శిక్షణ నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ఏఐ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే మన తెలంగాణలో జర్నలిస్టులకు ఏఐలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటి ప్రయత్నం అని ఆయన అన్నారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థి లాగా ఉండాలన్నారు. అదేవిధంగా తాను కూడా నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఏఐ శిక్షణలో భాగంగా ఏఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఏఐ పద్ధతులు, నియమ నిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. కృత్రిమ మేధ జర్నలిస్టుల వృత్తిలో భాగంగా తప్పనిసరి అయిందని, ఏఐ మనసును భ్రమింప జేసి తప్పుడు సమాచారాన్ని వివక్ష లాంటి సమాచారాన్ని అందించే ప్రమాదం ఉందన్నారు. తన వద్ద ఉన్న ఉదాహరణల ఆధారంగా ఏఐ అవుట్ పుట్ టూల్స్ కూడా జాతి, మత, వర్గ, లింగ భేదాలు కలిగించే కంటెంట్‌ను అందిస్తాయన్నారు.

ఆటోమేషన్‌లో భాగంగా ఏఐ ఏజెంట్స్ వస్తున్నాయని, దీని ద్వారా రాబోయే కాలంలో వివిధ రకాల ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. చాట్ జిపిటి, పెర్ప్లెక్సిటీ, నోట్ బుక్ ఎల్ ఎం, గూగుల్, జమినయి, మిడ్ జర్నీ, సోరా, విఇఓ3, తదితర టూల్స్‌ని పరిచయం చేసి జర్నలిస్టులు ఎలా ఉపయోగించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఉదాహారణల ద్వారా అవగాహన కలిగించారు.

ఏఐ డాటా ట్రైయినింగ్‌లో వినియోగంలో లోపం వల్ల, ప్రాంప్టింగ్ ఇంజనీరింగ్ సరిగా చేయకపోవడం వల్ల, ఈ వివక్ష లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చేందుతుంది అన్నారు. % నైతిక నియమాలు తదితర అంశాలకు లోబడి జర్నలిస్టులు బాధ్యతా యుతంగా కృత్రిమ మేథ పరిజ్ఞానంను ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

### మైనంపల్లి హనుమంతరావు ఆదేశంతో

## కౌకూర్ ధరణి ఎంక్లేవ్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

■ ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** కౌకూర్ ధరణి ఎంక్లేవ్‌లో 100 సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మచ్చు బొల్లారం కార్పొరేటర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడుతూ కార్పొరేటర్ జితేంద్రనాథ్ .. "ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల స్థానికులకు ఉన్న విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయి" తెలిపారు మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి ఆదేశాల మీదకే ట్రాన్స్ఫార్మర్ అయిందని ఆయన వివరించారు తాజాగా చోటుచేసుకున్న కొన్ని కరెంట్ ప్రమాదాల దృష్ట్యా, కౌకూర్ హరిజన బస్తీ, సంజయ్ గాంధీ నగర్, మహాదేవపూర్, పెన్షనపుర, భరత్ నగర్ ప్రాంతాల్లో 50 ఏళ్లుగా ఉన్న పాత ఇనుప స్తంభాలు, ఇంటి పైకప్పులకు అతి దగ్గరగా ఉన్న విద్యుత్ వైర్లు తొలగించేందుకు చర్యలు అవసరమని సూచించారు. ఈ మేరకు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సామాజిక సేవకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ వినతిపత్రాన్ని కార్పొరేటర్ జితేంద్రనాథ్‌కి అందజేశారు. తదనంతరం భరత్ నగర్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి వద్ద కార్పొరేటర్ జితేంద్రనాథ్ గారు, స్థానిక నాయకులు దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఏ.ఇ. లక్ష్మి భాయ్, కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, శ్రీశైలం, సర్వేష్ , కొండల్ రెడ్డి గారు, విష్ణు, శివరాజ్, నక్క శివా పాల్గొన్నారు. అలాగే కాలనీ పెద్దలు తివారి, సూర్య, రామకృష్ణ, శ్రీను, యువకులు అజయ్,ప్రశాంత్, మాధవ్, సిద్దు, రాకేష్, నిఖిల్ హాజరయ్యారు.

## సైనిక్ పురిలో హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం టైల్స్ షోరూం ప్రారంభం



**ఉప్పల్ -నవభూమి:** సైనిక్ పురిలో ఈశ్వరపురి కాలనీ, హై-టెన్షన్ రోడ్ లో "హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం టైల్స్ షోరూం"ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం ప్రోప్రైటర్ ఎన్. రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఆధునికరించిన షో రూమ్‌లో ఏజీయల్ ప్రీమియం టైల్స్, బాత్ రూమ్ గృహపకరణాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా లగ్జరీ, హస్తకళతో కూడిన టైల్స్, గృహపకరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, సౌందర్యం ఆవిష్కరణల కలయికకు ఏజీఎల్ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీయల్ టైల్స్ అసోసియేట్ డైరెక్టర్ షానాక్ పటేల్, ఏజీయల్ టైల్స్ ఏవిపి మిస్టర్ పరేష్ రావాని, ఏజీయల్ టైల్స్ డిజిఎం మిస్టర్జాన్ కె మామెన్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి షేక్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు

## ఉప్పల్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పలు గణనాథ మండపాలను సందర్శించి భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధుని ఆశీస్సులు అందుకొని ప్రజల శ్రేయస్సు కోరుతూ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మండపాలను సందర్శించిన అనంతరం మాట్లాడిన పరమేశ్వర్ రెడ్డి, "విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన న్యూ భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండపం,న్యూ భరత్ నగర్ విఘ్నేశ్వర ఫ్రెండ్స్ మండపం (సల్ల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో), శ్రీరామ కాలనీ మండపం (మల్లేష్, బచ్చురామ్ ఆధ్వర్యంలో), సాయిరామ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మండపం,ఇంద్రనగర్ మండపం, గణేష్ నగర్ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ మండపాలను సందర్శించారు. ప్రతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా, అన్నదాన కార్యక్రమాల్లోనూ పాల్గొని స్థానిక భక్తులతో కలిసి భోజనం చేశారు. మండప కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వినాయక మండప సభ్యులు,కాలనీ సంఘ ప్రతినిధులు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు

## వైయస్సార్ నగర్‌లో అన్నదానం

**భద్రాచలం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణంలోని వైఎస్ఆర్ నగర్ లో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం అన్న ప్రసాదం (అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్ నగర్ కాలనీ ప్రముఖులు గోదారవి గారి దంపతులు ఈ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

# మట్టి గణపతి ప్రతిమలను పూజిద్దాం

- చందానగర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు
- పూజలు చేసిన పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 3 :** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు విఘ్నేశ్వరుడు అని అన్నారు. దేవుళ్ల అందరిలో మొదట పూజలు అందుకునేది వినాయకుడే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు

మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని తెలియజేశారు. చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరకు మట్టి గణపతి ప్రతిమలను మన స్వగృహం ప్రాంగణంలోనే నిమజ్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నానని చెప్పారు. ఈ పూజా కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, జి.జనార్దన్ రెడ్డి, రామచందర్, నారాయణ, నరేందర్ బల్లా, అక్బర్ ఖాన్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో పూర్వ విద్యార్థుల తొలి సమావేశం

- గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరు కావాలని పూర్వ విద్యార్థులకు ఆహ్వానం
- అక్టోబర్ 17,18 తేదీలలో జేఎన్‌టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్, 2025





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) లో మొదటి సారిగా బ్యాచ్‌ల వారీగా పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ పూర్వ విద్యార్థుల వ్యవహారాలు (డాలా) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి 25 మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

**గోల్డెన్ జూబ్లీ వేడుకల ఆహ్వానం:**

ఈ సమావేశానికి రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. కళాశాల, విశ్వవిద్యాలయానికి గొప్ప పేరు తీసుకొచ్చిన పూర్వ విద్యార్థులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మౌలిక సదుపాయాలు, పరికరాలు, విద్యా ఎండోమెంట్స్ పరంగా పూర్వ విద్యార్థుల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. డాలా డైరెక్టర్ డాక్టర్ పి. భ్రమారా మాట్లాడుతూ.. 1970, 1985 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులను స్వాగతించారు. విశ్వవిద్యాలయంలో పూర్వ విద్యార్థుల సంఘం, దాని కార్యకలాపాల గురించి ఆమె వివరించారు. అక్టోబర్ 17, 18 తేదీలలో జరగనున్న జేఎన్‌టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్, 2025తో పాటు, త్వరలో జరగబోయే గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరు కావాలని పూర్వ విద్యార్థులను ఆమె ఆహ్వానించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు ప్రముఖ పూర్వ విద్యార్థులు తమ వ్యక్తిగత అనుభవాలను, కళాశాలతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని, అది మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ప్రతిజ్ఞ చేశారు. అనేక మంది పూర్వ విద్యార్థులు ఆవిష్కరణలు, వ్యవస్థాపకత, ఇంజనీరింగ్ విద్య వంటి రంగాల్లో విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. గోల్డెన్ జూబ్లీ వేడుకలు, జేజీఏఎం 2025లో 'కాఫీ టేబుల్ బుక్' విడుదల చేయాలని పూర్వ విద్యార్థులు ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, యూసీఈఎస్‌టీహెచ్, డాక్టర్ జి. వి. నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ సర్పంచ్, 24వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్ వారు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాస్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ కుంట్ల అమర్నాథ్, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు గండిగూడెం రమేష్, ఉప్పరి లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు జి.నరసింహా, బాలకృష్ణ నాయకులు కోటేష్, ప్రశాంత్, కుమార్, శ్రీను, రాజు, భిక్షపతి, డప్పు రాము,



భాను, డి.శ్రీను, అరుణ్, రమేష్, ఈ శ్రీనివాస్, సాయి కిరణ్, తలారి కృష్ణ స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల రమేష్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3:** అంబేద్కర్ యూత్ అసోసియేషన్, శ్రీ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు, స్థానికులకు భోజన వసతి కల్పిస్తూ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ పాల్గొన్నారు. ఆయన కు నిర్వాహకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక సేవే నిజమైన భక్తి అని, వినాయక నవరాత్రుల సందర్భంలో అన్నదానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ స్థానికుల సహకారంతో ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు

# విఘ్నేశుడికి ప్రత్యేక పూజలు చేసిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో బీ.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు గణేష్ మండపాలను సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాల్లో భాగస్వామ్యం ఆల్విన్ కాలనీలోని 124వ డివిజన్ సాయి నగర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం, టీం ధార్మిక్, ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్టాప్ వద్ద కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సతీష్ రావు సందర్శించారు. అలాగే, ఎన్టీఆర్ నగర్‌లోని ఏకదంతయ యూత్ అసోసియేషన్, శివమ్మ కాలనీలోని టీం ఏకదంతయ, దత్తాత్రేయ కాలనీలోని శ్రీకాంత్ అండ్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలుచోట్ల నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, కేబుల్ సాయి, సాయి గౌడ్, సురేష్, అరుణ్ రెడ్డి, బీ.ఆర్.ఎస్. కార్యకర్తలు, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# 23వ డివిజన్లో అన్న వితరణ

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 3:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం 23 వ డీవిజన ముస్తఫానగర్ రొడ్డు నెం 2 రామలయం దగ్గర వినాయక మండపంలో నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమాన్ని డీవిజన కార్పొరేటర్ షేక్ మక్బూల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నదాతలు పొట్టబతిన తరుణ, శ్వేత దంపతులతొ కలసి హాజరైన భక్తులకు అన్నదాన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప కమిటీ బాధ్యులు వడ్డెపలి వెంకటేశ్వర్లు, పి శీను, సిహెచ్ వెంకటేశ్వర్లు, పుల్కం రమేష పానుగంటి రవి, సామ లింగారెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడికి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు దంపతుల పూజలు

■ ఆయా అన్న ప్రసాద కార్యక్రమాలను ప్రారంభించిన కార్పొరేటర్ దంపతులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లోని పలు గణేష్ మండపాలను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ల సభ్యులు, కాలనీవాసులతో కలిసి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం:**
వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వినాయక ఉత్సవ కమిటీ, మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్, వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్, రోడ్ నంబర్ 11, వీకర్ సెక్షన్ కాలనీ, జడ్పీహెచ్ఎస్ స్కూల్ దగ్గర, త్రీ టెంపుల్స్ దగ్గర, ఆల్విన్ కాలనీ ఫేస్ 1, వినాయక నవోదయ యూత్ అసోసియేషన్, రిక్షా పుల్లర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, రామకృష్ణ నగర్ మెయిన్ రోడ్‌లో నవీన్, బాలకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కార్పొరేటర్ సందర్శించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

■ ఆయా ప్రాంతాల్లో అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించిన బండి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి బండి రమేష్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు.




బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ, అల్లాపూర్, బాలానగర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లోని గణనాథులను ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్, ఆయా ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు వినాయక చవితిశుభాకాంక్షలు తెలియజేస్తూ, నిర్వాహకులను అభినందించారు. పార్వతీ తనయుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ రైతులకు రైతు బంద్ నిధులు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి : ఎంపి ఈటల రాజేందర్

■ ఎంపి ఈటల రాజేందర్‌ను రైతు బంధు వెంటనే ఇప్పించాలని స్థానిక నాయకులు రైతులతో కలిసి వినతిపత్రం



**మేడ్చల్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి ఘట్కేసర్ మండల్ పరిధిలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం నుండి రావాల్సిన రైతుబంధు పథకం రాక మన ఉమ్మడి ఘట్కేసర్ మండల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వీరికి మద్దతుగా మన బిజెపి పార్టీ బి ఆర్ ఎస్ పార్టీకాంగ్రెస్పార్టీవాళ్లుఅఖిలపక్షం పార్టీలకు చెందిన అందరూ రైతులు తో కలిసి



మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులకు మద్దతుగా మేడ్చల్ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఘట్కేసర్ మండల్ మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర నాయకులు రామోజీఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ బండారి శీనన్న ధర్మారెడ్డి ఎదులాబాద్ బిజెపి సీనియర్ నాయకులు గట్టుపల్లి మల్లేష్ ఈటెల మల్లేష్ కొరముల బిజెపి నాయకులు మహేష్ గౌడ్ ఉమ్మడి ఘట్కేసర్ మండల రైతులు అందరూ మన ఎంపీ ఈటల రాజేందర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# అల్లాపూర్‌లో గణనాథుడికి పట్నం మహేందర్ రెడ్డి, శేరి సతీష్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని తెలంగాణ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ గణేష్ మండపంలో వారు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ కేపీహెచ్‌బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్, కూకట్ పల్లి ఏఎంసీ డైరెక్టర్ ఫణి, కొమ్ము బాబు, రామకృష్ణ రెడ్డి, శ్రీధర్ చారి, గిరిని నాయుడు, దాసర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకురాళ్లు రేష్మ, దార్ల వనజ, వాణి, యమున, సరోజ, ప్రణతి, దివ్య, భాగ్య, మరియు గణేష్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హెచ్‌ఎఎల్‌లో అన్నదాన కార్యక్రమంలో సీఐ నర్సింహారాజు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3:** బాలానగర్ డివిజన్‌లోని హెచ్.ఎ.ఎల్ టౌన్‌షిప్‌లో హెచ్.ఎ.ఎల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాలానగర్ సీఐ నర్సింహారాజు ముఖ్య అతిథిగా హాజరై, గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు నాలుగు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పరిశ్రమ కార్మికులు, అధికారులు, కాంట్రాక్ట్ వర్కర్లు, క్యాజువల్ కార్మికులు, అప్రెంటిస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎ.ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్ మోహనరావు, డీజీఎం హెచ్.ఆర్ సూరకుమార్ రౌట్, సీఎం హెచ్.ఆర్ ప్రహ్లాద్, కామ్ మెంబర్లు, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు వెంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, కర్క నాగరాజు, చందర్ రావు నాయక్, కోశాధికారి ప్రవీణ్, మహిళా నాయకులు భారతి, మంజుల, భాగ్య, జాహ్నవి, నీలవేణి, కూతడి కృష్ణా, నాగరాజు, బాబీ, రాంచందర్, జోగారావు, సత్యనారాయణ, రవి, సుధీర్, నాగార్జున, వెంకటేష్, వెంకటపతి, నవీన్, అనిల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు కామారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3 :** జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించనున్న సీఎం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్ చేరుకోనున్న సీఎం లింగంపేటలో వరదలకు దెబ్బతిన్న లింగంపల్లికుర్దు ఆర్%ఆ%బి బ్రిడ్జ్ ను పరిశీలించనున్న ముఖ్యమంత్రి బుడిగిడ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్న సీఎం కామారెడ్డి మున్సిపాలిటీలో దెబ్బతిన్న రోడ్లను, జీఆర్ కాలనీని సందర్శించనున్న సీఎం అనంతరం కామారెడ్డి ఐ డి ఓ సి లో ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించి వరద నష్టంపై జిల్లా అధికారులతో సమీక్షించనున్న ముఖ్యమంత్రి

# మున్సిపల్ ఆఫీసులో విఘ్నేశ్వర పూజలు

- ప్రత్యేక పూజలో పాల్గొన్న కమిషనర్ రాజు, బన్నాల ప్రవీణ్



**ఉప్పల్, నవభూమి, సెప్టెంబర్ 3-** వినాయక నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని దర్శించుకుని మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.



సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. చిల్కానగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించిన కార్పొరేటర్ ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డిఇ వెన్నెల గౌడ్, జిహెచ్ఎంసి సిబ్బంది, కాంట్రాక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బుద్ధం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, బాలు, బంటి తదితరులు పాల్గొన్నారు.

# టీసీఎస్ ఐఓఎన్ ప్లేస్‌మెంట్ ప్రోగ్రాంపై ఆన్‌లైన్ సమీక్షా సమావేశం

- పైలట్ ప్రాజెక్ట్‌ను విద్యార్థులు సువర్ణావకాశంగా భావించాలని వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి సూచన
- విద్యార్థులకు అన్ని విధాలా సహకరిస్తామని టీసీఎస్ ఐఓఎన్ అధికారులు హామీ
- శిక్షణను పూర్తి చేసుకుని, ఉద్యోగాలు పొందిన వారికి మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రాలు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని (యూసీఈఎం) విద్యార్థుల ప్రయోజనం కోసం పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించిన టీసీఎస్ ఐఓఎన్ ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రామ్ ఫర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ట్రైనీ ఐటీ ప్రోగ్రామ్ (టీసీఎస్ ఐఓఎన్ పీఎస్‌పీ జీఈటీ)పై టీసీఎస్ ఐఓఎన్, జేఎన్‌టీయూ హెచ్ సంయుక్తంగా ఆన్‌లైన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించాయి. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల



శ్రీధర్ బాబు, జేఎన్‌టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి చొరవతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.

**విద్యార్థుల నుంచి అభిప్రాయ సేకరణ:**

ఈ ఆన్‌లైన్ సమావేశానికి జేఎన్‌టీయూ హెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. యూసీఈఎం ప్రిన్సిపాల్ డాక్టర్ బి. విష్ణు వర్ధన్, టీసీఎస్ ఐఓఎన్ అధికారులు సతీష్ కుమార్ దేవరకొండ, లీనా, మోహిత్ పాండే, నరేందర్ గుర్రంతో పాటు మంథనిలోని మెంటార్లు, విద్యార్థులు హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంపై విద్యార్థుల నుంచి అభిప్రాయాలను కోరడంతో పాటు, దాని నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించారు. మొత్తం 20 వారాల ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే 5 వారాల శిక్షణ పూర్తయింది. మిగిలిన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి విద్యార్థులకు అన్ని విధాలా సహకరిస్తామని టీసీఎస్ ఐఓఎన్ అధికారులు హామీ ఇచ్చారు. గోల్డెన్ ఛాన్స్ ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను విద్యార్థులు ఒక సువర్ణావకాశంగా భావించాలని వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత క్యాంపస్ నుంచి కార్పొరేట్ ప్రపంచానికి సజావుగా మారడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణను పూర్తి చేసుకుని, ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు తెలిపారు. శిక్షణలో భాగంగా ఇంగ్లీష్ మాడ్యూల్‌ను మరింత బలోపేతం చేయడానికి జేఎన్‌టీయూ హెచ్‌కు చెందిన ఇంగ్లీష్ అధ్యాపకుల సేవలను కూడా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో చైన్‌మన్‌ల నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన జడ్సీ హేమంత్ భోర్కడే
- ఉద్యోగులకు సర్కిళ్ల కేటాయింపులో తీవ్ర జాప్యం
- రిపోర్ట్ చేసిన 12 రోజుల తర్వాత నియామకాలు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 3:** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కొనసాగుతూనే ఉంది. బదిలీపై వచ్చిన చైన్మన్లకు సర్కిళ్లను కేటాయించడంలో తీవ్ర జాప్యం జరిగింది. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో దాదాపు 12 రోజులు ప్రతిరోజూ జోనల్ కార్యాలయానికి వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చుని వెళ్లిపోయారు. జిహెచ్ఎంసి పరిధిలోని శేరిలింగంపల్లి, కూకట్ పల్లి, ఖైరతాబాద్, సికింద్రాబాద్, ఎల్బీ నగర్, చార్మినార్ జోన్ల పరిధిలో పని చేస్తున్న 65 మంది చైన్మన్లు, 4వ తరగతి ఉద్యోగులను బదిలీ చేస్తూ ఆగస్టు 20వ తేదీన గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. శేరిలింగంపల్లి జోన్ కు బదిలీ అయిన ఏడుగురు చైన్మన్లలో నలుగురు 22వ తేదీన, ఒకరు 23వ తేదీన, ఇద్దరు 25వ తేదీన జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. బదిలీపై వచ్చిన చైన్మన్లను సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లకు కేటాయిస్తూ జోనల్ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖైరతాబాద్ సర్కిల్-17 నుండి బదిలీపై వచ్చిన పి.మోహన్ కుమార్, ఎ.సత్యనారాయణలను శేరిలింగంపల్లి సర్కిల్-20కు, మూసాపేట సర్కిల్-23 నుండి వచ్చిన ఎ.లింగం, చాంద్రాయణగుట్ట సర్కిల్-8 నుండి వచ్చిన బి.కరణ్ కుమార్ లను చందానగర్ సర్కిల్-21కు, కూకట్ పల్లి సర్కిల్-24 నుండి వచ్చిన జి.లచ్చయ్యను రామచంద్రాపురం-పటాన్ చెరు సర్కిల్-22కు, మూసాపేట సర్కిల్ నుండి వచ్చిన ఎస్.విజయ్ కుమార్ ను యూసఫ్ గూడ సర్కిల్-19కు కేటాయించారు.

# పార్క్ స్థలం కబ్జాపై హైడ్రాకు ఫిర్యాదు

**"ప్రజల కోసం" అధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి**



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబ ర్ 3:** పార్కు స్థలం కబ్జాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైడ్రా కమిషనర్ కు "ప్రజల కోసం" వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి ఫిర్యాదు చేశారు. చందానగర్ సర్కిల్ లోని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల హుడా కాలనీలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సమీపంలో మంజీరా రోడ్డును అనుకొని దాదాపు 200 గజాల పార్క్ స్థలం ఆక్రమా లకు గురైందని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా చందానగర్ సర్కిల్-21లో 10 సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పార్కు స్థలాలను కబ్జా చేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి ప్రశ్నించారు. హైడ్రా అధికారులు స్పందించి వెంటనే పార్కు స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపా రని మల్లారెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి అన్ని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగ పడేలా తీర్చిదిద్దాలని కోరారు.

# మేడ్చల్ మెడిసిటిలోనే గుండె ఆపరేషన్లు

## అత్యాధునిక క్యాత్ లాగ్‌ను ప్రారంభించిన డాక్టర్ జగదీశ్‌రెడ్డి





**మేడ్చల్- సెప్టెంబర్ 3:( నవభూమి ప్రతినిధి )** మేడ్చల్ ప్రాంత ప్రజలకు అత్యవసర పరిస్థితులలో గోల్డెన్ అవర్ చికిత్స అందించే దిశగా మెడిసిటి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ లో భాగమైన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అత్యాధునిక క్యాత్ ల్యాబ్ ను ప్రారంభించారు. దీని ద్వారా మేడ్చల్ ప్రాంతంలో 24/7 సమయంలో సమగ్రమైన గుండె సంరక్షణ సేవలకు నాంది పలికింది. దీంతో మొదటిసారిగా, మేడ్చల్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఇకపై అత్యవసర అధునాతన గుండె చికిత్సల కోసం హైదరాబాద్ నగరానికి వెళ్ళవలసిన అవసరం లేకుండా ఈ ప్రాంతంలోనే ఈ సేవలు పొందవచ్చు. ఈ కొత్త క్యాథ్ ల్యాబ్ హార్ట్ ఎటాక్ నిర్వహణ, యాంజియోప్లాస్టీ, యాంజియోగ్రఫీ, పేస్‌మేకర్ ప్రక్రియలు, మరియు ఇతర ప్రాణాలను రక్షించే గుండె చికిత్సలను నిరంతరం నిర్వహించడానికి అవసరమైన అన్ని సదుపాయాలతో సిద్ధంగా ఉంది.క్యాత్ ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా డా. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ గుండె జబ్బులలో ప్రతి క్షణం చాలా కీలకమని. ఈ క్యాథ్ ల్యాబ్తో, మేడ్చల్ లో ఉన్న రోగులు ఇప్పుడు స్థానికంగానే తక్షణ అధునాతన గుండె చికిత్సను పొందగలరని వివరించారు. ఇది ఎన్నో ప్రాణాలను కాపాడటమే కాకుండా, ఇంతకు ముందు రోగులను నగరానికి తరలించాల్సి వచ్చే కుటుంబాల ఆందోళనను కూడా తగ్గిస్తుందన్నా రు.

మెడిసిటి సీఈఓ ఇనిష్ మర్చంట్ మాట్లాడుతూ మేడ్చల్‌లో అన్ని సూపర్ స్పెషాలిటీ సేవలను అందించాలనే మెడిసిటి ఆశయాన్ని నొక్కి చెప్పారు. "కార్డియాలజీతో పాటు, ఇప్పుడు మేము న్యూరాలజీ, న్యూరో సర్జరీ, 24/7 బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్, మెడికల్ & సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, బారియాట్రిక్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ, వాస్కులర్, డయాబెటిక్ ఫుట్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ – వంటి సేవలను కూడా అందిస్తున్నామని వెల్లడించారు. వీటికి తోడు, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ పీడియాట్రిక్స్ వంటి ముఖ్యమైన విభాగాల సహాయం కూడా లభిస్తుందని తెలిపారు. అందుబాటైన ధరలకి ఒకే చోట పూర్తి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే మా లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే మేడ్చల్ లో మొట్ట మొదటి స్ట్రోక్ యూనిట్ ప్రారంభించి ఇపుడు అత్యాధునిక క్యాత్ ల్యాబ్ ను ప్రారంబించడం ద్వారా మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రజలకు దగ్గరగా, ప్రత్యేకమైన, ప్రాణాలను రక్షించే ఆరోగ్య సంరక్షణను అందించాలనే తన నిబద్ధతను మరింత బలోపేతం చేసుకుంది.

# 12 మంది సభ్యులకు నియామక పత్రాలు అందజేత



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3-** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం పునరుద్ధరణ మండలి కమిటీ సభ్యులుగా 12 మంది సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కె మోహన్ రెడ్డి అందజేశారు బుధవారం ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన సభ్యులందరూ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సంయిచర్ మరియు కార్య నిర్వహణ అధికారి వీరేశం చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు స్వీకరించిన వారిలో రామచంద్ర రావు వెంకటరామిరెడ్డి , చెట్ల రవి శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,శేఖర్ , బాలకృష్ణ, నిమ్మ సుమతి రెడ్డి, విజయలక్ష్మి, శారద ఉన్నారు

# న్యూఢిల్లీలోని తమిళనాడు హౌస్‌లో వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 3 :** న్యూఢిల్లీలోని తమిళనాడు హౌస్‌లో ఈ రోజు ఉదయం 9:00 గంటలకు వివిధ రాష్ట్రాల గౌరవ ఆర్థిక మంత్రుల సమావేశంలో గౌరవనీయ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కా పాల్గొననున్నారు. తరువాత, ఉదయం 11:00 గంటలకు, న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్లో జరిగే 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి గౌరవనీయ ముఖ్యమంత్రి హాజరు కానున్నారు, ఇక్కడ జీఎస్టీ రేటు నిర్మాణం ఆదాయ భాగస్వామ్యంపై కీలకమైన చర్చలు షెడ్యూల్ చేయబడతాయి

# 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదించాలి

## ■ తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి డిమాండ్



**మేడ్చల్- సెప్టెంబర్ 3 : ( నవభూమి ప్రతినిధి ప్రతినిధి )** 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదించాలని తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి డిమాండ్ చేశారు. మేడ్చల్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి ఆధ్వర్యంలో బిసి, ఎస్సి, ఎస్టి సంఘాలతో కలసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై కనీసం చర్చ జరగకపోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల పై తీర్మానం చేసి కేంద్రానికి పంపినా పార్లమెంట్లో చర్చించక పోవడం కేంద్రము నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ఎంపీలు కూడా పార్లమెంట్లో నోరెత్తక పోవడం బాధాకరమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ఉద్యోగాలు రాజకీయ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించాలి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రాతిపదికన రాజకీయంగా పోటీ చేసేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేవరకు అన్ని సంఘాలతో కలసి పోరాటం చేయాలన్నారు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఎర్ర విజయ్ మాట్లాడుతూ ఈ పోరాటంలో దళిత,బహుజన విద్యార్థి యువజనులు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తొందరగా అమలు అయ్యేవిధంగా చొరవ తీసుకోవాలన్నారు ఈ క్రమంలో నాయకులు హెూమరాజ్. ఉపాధ్యక్షులు,కిషోర్ జనరల్ సెక్రటరీ దళిత సంఘాల మెదక్ జిల్లా అధ్యక్షులు హృద్యరంజన్ అంబేద్కర్ సంఘం నాయకులు ప్రవీణ్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# గణపతులు వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్, శ్రీరామ్ నగర్(బి) లోని గణపతి మండపల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్కు త్బుల్లాపూర్నియో జకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్, శ్రీరామ్ నగర్(బి) లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవ్వడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలుచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, సంతోష్, శ్రీరామ్, వజ్రప్ప, లింగప్ప, సాంబన్న, నరసింహ, దేవరాజ్, రాము, రాములు, సాయి, ఆసిఫ్, ముస్తకిం, రజాక్, రాంబాబు, ఉజిరప్ప, రవిమహేష్, విజయ్, లింగప్ప, బాబు, అజయ్, శివ, బస్తీ వాసులు, మహిళలు భక్తులతో పాటు పాల్గొన్నారు



# తారానగర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

## ■ వినాయక మండపం వద్ద అన్నదానం

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 2:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. తారానగర్ లో దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఏర్పాటు చేస్తున్న వినాయక మండపంలో 23 అడుగుల భారీ ప్రతిమను ప్రతిష్ఠించి వైభవంగా పూజోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి 2000 మందికి పైగా అన్నదానం చేశారు. తారానగర ప్రాంతంలోని దుకాణదారులు, స్థానిక నివాసులు, పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు, వివిధ రాజకీయ పార్టీలు, పలు సంస్థలకు చెందిన నాయకులు ఏకదంతుడిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో నాయకులు, ఉత్సవాల నిర్వాహకులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, బొమ్మ విశ్వేశ్వర్, చిన్న సత్యనారాయణ, మారం వెంకట్, గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# కవి,రచయిత జర్నలిస్టు యోహాన్ దండే కన్నుమూత



**కూకట్‌పల్లి సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి ఆదాబ్ హైదరా బాద్ పాత్రికేయుడు యోహాన్ దండే(45) గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం మధ్యాహ్నం బాత్‌రూమ్‌కు వెళ్లి అక్కడే అపస్మారస్థితికి వెళ్లారు. పక్కింట్లో ఉన్న ఇంట్లో బావమరిది రామారావు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగానే గుండెపోటు వచ్చి చనిపోయారు. యోహాన్ నాస్తికుడు. చక్కని కవిత్వంతో పాటు వచనం అలవోకగా రాసేవారు. అనారోగ్య పీడితుడు.ఆయన మృతికి నవభూమి తెలుగు దినపత్రిక ఎడిటర్ అజీద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రేపు అనగా గురువారంనాడు చింతల్ చర్చి వద్ద అంత్యక్రియలు జరుగుతాయి.

# వినాయకున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గ సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ మార్కెట్లో సీనియర్ నాయకులు తాటి రవికుమార్ ఏర్పాటు చేసినటువంటి 25 వ సంవత్సర వినాయక నవరాత్రి ఉత్సవాలకు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఐదుల మందికి ఏర్పాటు చేసినటువంటి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సంఘం అధ్యక్షులు బసవరాజు కమిటీ సభ్యులు తాటి నరహరి, శశి గౌడ్, లక్ష్మణ్ మూర్తి, పివిఆర్ కుమార్, ముకుంద రావు, అవినాష్ చౌదరి, ప్రసాద్ నాయుడు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయు టియుడబ్ల్యులో పెద్ద ఎత్తున చేరికలు

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గం టియుబ్ల్యు-ఐజేయులో యూనియన్ సభ్యత్వ నమోదు

**కుత్బుల్లాపూర్ -సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** జర్నలిస్ట్ యూనియన్ ల నుండి ఐ జే యూ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అయిన టియుడ్ల జే లో చేరారు. మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్, దయాకర్ రెడ్డి కుత్బుల్లాపూర్ టీయూడబ్ల్యూజే యూనియన్ సెక్రటరీ సాయిబాబా ఆధ్వర్యంలో తమ తమసభ్యత్వాలను తీసుకున్నారు.ఐజేయుటీయూడబ్ల్యూజే యూనియన్ లో ప్రభాకర్ రెడ్డి,ఈటీవీ సంతోష్ యాదవ్, టీ న్యూస్ జనార్ధన్ రెడ్డి,విసిక్సర్తో సంతోష్ రెడ్డి, ఎన్టీవీ సూర్య నారాయణ రెడ్డి,బిగ్ టీవీ రవీందర్ రెడ్డి, ఏబీఎన్ రాజు రెడ్డి, ఐ న్యూస్ భాస్కర్ రెడ్డి, టీవీ5 ప్రవీణ్, టెన్ టీవీ ప్రవీణ్, నరేందర్ ,హెచ్ఎంటీవి శ్రీధర్,ఏబీవీపీ నవీన్, బి ఆర్ కే న్యూస్ సతీష్, 99 టీవీ రవి, వి ఫైవ్ రాజేష్, కలికి మూర్తి, దత్తు, సైదులు, ఆలీ, రాము,నవీన్ రాజు,రవి కుమార్, రాజేశ్వర్, నాగబాబు,, మల్లేశం, రాజశేఖర్ యాదవ్, క్రిష్ణ, వజీర్ మహమ్మద్, సత్యనారాయణ, తదితరులు సభ్యత్వం తీసుకున్నారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి అమలు చేసి కనీస వేతనం రూ.26,000 నిర్ణయించి,అమలు చేయాలి

- నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న కార్మికులను ఒక్కపూట 8 గంటలపని విధానం అమలు చేయాలి
- కార్మికులు ప్రమాదాల్లో మరణిస్తే రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి







**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ...లి దేశంలో నూటికి 95 % పారిశుధ్య కార్మికులు దళితులు,దళిత కింది కులాలే.వెనకబడిన కులాల ప్రజలే.చట్టసభల్లో గౌరవ వేతనం పేర నేతలు వారి జీతాలు పెంచుకున్నట్టు ఈ కార్మికుల గురించి ఎవరూ పట్టించుకోరు. కనీసం వారి జీవితాలకు కనీస రక్షణ, కుటుంబాల రక్షణకు జీవిత బీమా కూడా లేని దౌర్భాగ్యపు జీవితాలు అనుభవిస్తున్న మనుషుల గురించి పౌర సమాజం పాలకులపై నిరంతరం వత్తిడి పెట్టి ఈ సమాజపు శుభ్రతకోసం, సామాజిక ఆరోగ్యం కోసం శ్రమిస్తూ అనారోగ్యాలపాలై జీవితాలను అర్పిస్తున్న పారిశుధ్య కార్మికులకు గౌరవప్రద జీవితాన్ని అందించుటకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది..ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని దశల వారీగా నైనా పారిశుధ్య కార్మికులతో మొదలు పెట్టి అన్ని రకాల కార్మికులకి మెరుగైన జీతాలు ఇవ్వాలి. వారికి గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా వసతులు కల్పించాలి. వారికి నిత్యం ప్రభుత్వం వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించాలి. పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ప్రత్యేక ఆరోగ్య బీమా సదుపాయాన్ని కల్పించాలి.సంక్షేమ పథకాల్లో ముందుగా వారికి ప్రాధాన్యత కల్పించాలి.పారిశుధ్య కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా స్వీకరించాలి. వారికి విరమణ అనంతరం సౌకర్యాలు కల్పించాలి. అప్పుడే సమాజం ఈ పనులు చేసే మనుషులు పట్లా కాస్తలో కాసింత అయినా గౌరవంగా చూస్తాయి. సమాజం చూడకపోయినా వారి ఉద్యోగ భద్రతతో ఆ పని చేసే ప్రజలు ఆత్మగౌరవతంతో, ఆత్మాభిమానంతో ఉండగలరు. ఆ కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుని సమాజంలో ఒక స్థితిలో నిలపడగలవు.ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులుఏ.అశోక్, జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %డ%ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ప్రగతి నగర్ సుందరయ్య భవన్లోనిర్వహించు కోవడం జరిగింది. కనీసం వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,డ్యూటీలో భాగంగా ప్రమాదంలో కార్మికులు చనిపోతే వారికీ దహన (మట్టి) ఖర్చులకు 30,000/-రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనరల్ బాడీ సమావేశం ద్వారా డిమాండ్ చేస్తున్నాం.ఈ జనరల్ బాడీ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నమని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవాడం జరుగుతుందని తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23 మంది తో నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులు - రాథోడ్ సంతోష్ కార్యదర్శి- పెంటయ్య . గౌరవ అధ్యక్షులు- వెంకట్రాజ్యం కోశాధికారి- ఎల్లమ్మ. ఉపాధ్యక్షులు :-కే.లక్ష్మి, ఏం. నరసింహ. సహాయ కార్యదర్శులు పి. నరసింహ, నాగలక్ష్మి 17 మంది కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు..ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు వెంకట్రామయ్య , నాగభూషణ్, యూనియన్ నాయకులు ఎల్లమ్మ, పెంటయ్య, శ్రీను, మనీ, చెన్నయ్య, శ్రీనివాస్, అంజి, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# 8న ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడికి మాల మహానాడు పిలుపు

- రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం
- రోస్టర్ పాయింట్ 22 నుండి 16కు తదించాలని డిమాండ్
- జీవో నెంబర్ 99 ను తక్షణమే సవరించాలి
- ఎస్సీ వర్గీకరణ జివో 99 పాపంలో అందరి ఎమ్మెల్యేల భాగస్వామ్యం..అందుకే ముట్టడి
- మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం



**మేడ్చల్,సెప్టెంబర్ 3,(నవభూమి న్యూస్):** మేడ్చల్ జిల్లాలోనీ ఘట్కేసర్ పట్టణ కేంద్రంలో జాతీయ మాల మహానాడు మున్సిపల్ అధ్యక్షులు ఎజ్జల రఘు, మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమ చూపి అణిచి వేస్తున్న తీరు జీవో 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ జీవో 99లో అందరి ఎమ్మెల్యే ల భాగస్వామ్యం ఉన్నందున జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారి పిలుపుమేరకు ఈనెల 8న జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను మాల మహానాడు ఆధ్వర్యంలో ముట్టడి చేయాలని పిలుపునివ్వడం జరిగినది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో 99 వెనక్కి తీసుకోవాలని రోస్టర్ పాయింట్లు 22 నుంచి 1 పాయింట్ కు తగ్గించాలని అదేవిధంగా జీవోను 99 ను సవరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా వారిని పాతాళంలో తొక్కడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని భవిష్యత్తులో ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితోపాటు అనేక కార్యక్రమాలు రూపొందిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడిగం ప్రవీణ్ , టి. రాములు, గుమ్మడి రాము, ఈసామ్ మధు, పర్నాటి సాయికిరణ్, గుమ్మడి అనిల్, ఎస్ బద్రి, మంతూరీ గోపి తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** వినాయ నవరాత్రి ఉత్సవాల భాగంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్, చర్చ్ గాగిల్లాపూర్, బౌరంపేట్ గ్రామాలలో వివిధ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని దర్శించుకున్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదాసు వెంకటేష్, అర్కల అనంతస్వామి ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, ఎక్స్ ఉప సర్పంచ్ కుంట్ల అమర్నాథ్, వార్డు ప్రెసిడెంట్లు గండిగూడెం రమేష్, ఉప్పరి లక్ష్మణ్, శ్రీధర్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, మాదాస్ నవీన్, శామీర్పేట్ ప్రకాష్ స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి నిమజ్జనంలో పాల్గొన్న కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ -సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ నిన్న జరిగిన గణనాథుడి నిమర్జనం కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఉట్టికార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూన అంతయ్య గౌడ్, ఇంద్రసేనారెడ్డి, ఆర్ బాలరాజ్, ఇంద్రసేన గుప్తా, మోహన్ రెడ్డి, పెంటా రెడ్డి, ఆర్ యాదగిరి, యాం సాగర్, కూన రాఘవేందర్ గౌడ్, వెంకటేష్, విద్యాసాగర్, బాబు పటేల్, దాసరి నరసింహ, యశ్వంత్ రెడ్డి, సుజిత్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నరేష్ గౌడ్ గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

**హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్: - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో ఈ రోజు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని, పాఠశాల వాతావరణాన్ని మరింత సజీవంగా మార్చారు. ఈ సందర్భంలో పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల స్థానంలో బోధన బాధ్యతలు చేపట్టి, తాము ప్రాక్సీ ఫెసిలిటేటర్స్‌గా మారి తరగతులను బోధించారు. ఈ అనుభవం ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి వెనుక ఉన్న కఠినత, బాధ్యత, సహనం, సృజనాత్మకత గురించి ప్రత్యక్ష అనుభవం పొందారు. విద్యార్థులు ఒక పాఠాన్ని ఎలా సిద్ధం చేయాలి, పిల్లలను ఎలా అర్థం చేసుకోవాలి, వారిని ఎలా నియంత్రించాలి, సహాయక బోధన సాధనాలను ఎలా వినియోగించాలి అన్న అంశాలను స్వయంగా నేర్చుకున్నారు. ఈ అనుభవం ద్వారా పిల్లలు గ్రహించిన ముఖ్యమైన విషయం ఏమిటంటే స్పష్టమైన కాన్సెప్ట్‌లు, సరైన మార్గదర్శకత్వం, నైపుణ్య పద్ధతుల బోధన ఉంటే ప్రతి విద్యార్థి సులభంగా చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకుంటాడు. ఈ కార్యక్రమానికి చైర్మన్, విద్యారత్న లయన్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రోత్సహించారు. ఆయన సృజనాత్మక ఆలోచనలు, ప్రేరణాత్మక సందేశాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహించాయి. సాంస్కృతిక ప్రదర్శనలు,



ప్రసంగాలు, ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతాభావంతో ఇచ్చిన నివాళులు ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దాయి. పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రశంసిస్తూ, ఈ వేడుకలో విద్యార్థుల సృజనాత్మకతను అభినందించింది. స్వయంపరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులు పాఠశాల కార్యకలాపాలను అనుభవించి, ఉపాధ్యాయుల కష్టాన్ని అర్థం చేసుకున్నారు. ఈ అనుభవం వారికి నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం, సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవాన్ని మరింత పెంచింది.

















## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం, మహిళా ఉద్యోగి అరెస్టు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 3 :** డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిన కేసులో ఒక మహిళా ఉద్యోగిని బాలానగర్ పోలీసులు అరెస్టు చేశారు. మెదక్ కలెక్టరేట్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగినిగా పనిచేస్తున్న ఆమెను న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 455 బై 2025 కింద సెక్షన్లు 318(4), 316(2), 316(5) ఆర్ బై డబ్ల్యు 61(2) బీఎన్ఎస్ కింద కేసు నమోదైంది. నిందితులు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తామని నమ్మబలికి 2.5 లక్షలు మోసం చేశారు. ఈ కేసులో ఏ2 నిందితురాలిగా ఉన్న ఎం. గీత, మెదక్ కలెక్టరేట్‌లోని అవుట్‌వార్డ్ సెక్షన్‌లో పనిచేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా బుధవారం ఆమెను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## రైతు రుణమాఫీ - రైతు బంద్ నిధులు ప్రభుత్వం వెంటనే నిధులు చేయాలి: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి ఘట్కేసర్ మండల పరిధిలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం నుండి రావాల్సిన రైతు రుణమాఫీ రాక మన ఉమ్మడి ఘట్కేసర్ మండల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు మద్దతుగా అఖిలపక్షం నాయకులు రైతులందరు కలిసి స్థానిక మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని స్థానిక ఎమ్మెల్యే చామకురా మల్లారెడ్డి ని కలిసి ప్రభుత్వం పై ఒత్తిడి చేసి రైతుల సమస్యలు వెంటనే తీర్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులు అఖిల పక్ష నాయకులు రైతులందరు హాజరైయ్యారు

## వినాయకులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో భవాని నగర్, వల్లభాయ్ పటేల్ నగర్, సంజయ్ గాంధీ నగర్, కైలాస హిల్స్ కట్టమైసమ్మ బస్తి పరిధిలో పలు వినాయక మండపాలను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నబిజెపి నాయకులు గాజుల రామారావు కార్పొరేటర్ రావుల శేషగిరి తదితర నాయకులు పాల్గొన్నారు





## విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి" స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వినాయకుని వద్ద పూజలు, అన్నదానం కార్యక్రమం



**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 3: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం, 132-డివిజన్, జీడిమెట్ల విలేజ్లో, శ్రీ గణేష్ నవరాత్రులలో భాగంగా 8వ రోజు ఉత్సవాలలో ఈరోజున భక్తులు పూజలతో పాటు, హారతులు సమర్పించారు .ఈ కార్యక్రమంలో అన్న దానం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో కాలే నాగేష్, కాలే గణేష్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, భక్తులు కాలనీవాసులు, స్థానికులు పాల్గొన్నారు

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ - 3 మహావీర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహావీర్ యూత్ అసోసియేషన్ సభ్యులు,ఇందిరమ్మ కాలనీ ఫేస్-3 కాలనీ వాసులు, స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మాణిక్య నగర్, వీరస్వామి నగర్, సంక్షేమ సంఘం వారు, కుత్బుల్లాపూర్ గ్రామం లోని మూడుగుళ్ల దేవస్థాన కమిటీ వారు నెలకొల్పిన వినాయక మండపాల వద్ద,వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ విచ్చేసి, శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదానకార్యక్రమాన్నిప్రారంభించారఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, బస్తీలలో కాలనీలలో కులమతాలకు అతీతంగా, అందరూ కలిసిమెలిసి జరుపుకునే పండుగ వినాయక చవితన్నారు.శ్రీ విఘ్నేశ్వరుడు కుత్బుల్లాపూర్ నియోజక ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్ననన్నారు.ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, మూడు గుళ్ళ దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు భరత్ సింహ్మారెడ్డి



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని బహదూర్ పల్లి,అపురూప కాలనీసుభాష్ నగర్,శ్రీ కృష్ణ నగర్,జైరాం నగర్,జీడిమెట్ల గ్రామం,శ్వేతాఆర్యన్అపార్ట్మెంట్,అయోధ్య నగర్ లలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాదుడిని దర్శించుకొని తదుపరి గణనాదుని నిమ్మజన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

## వినాయకుని మండపాల వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 3:(నవభూమి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మల్లన్న గుడి, జర్నలిస్ట్ కాలనీ, బండారి లేఔట్, ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్ప, పలుచోట్ల వినాయకుని మండపాలు దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాలలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

